క్లుప్తంగా

13న కార్మికులకు సెలవు

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 తేదీన కార్మికులకు వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం ప్రకటించింది. దీన్ని కార్మికులు వినియోగించుకోవాలని నరసన్నపేట సహాయ కార్మిక అధికారి విభూతి జయశంకర్ బుధవారం తెలిపారు. దుకాణాలు, వివిధ సంస్థల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. యజమానులు గమనించి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నారు.

పదో తేదీలోగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

టెక్కలి: విద్యా హక్కు చట్టం ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు సంబంధించి ఈ నెల పదో తేదీలోగా అడ్మిషన్లు పొందాలని ఉప విద్యాశాఖాధికారి విలియమ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. టెక్కలి మండలానికి సంబంధించి సుమారు 36 మంది పేద విద్యార్థులు వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న 170 మంది ఉద్యోగులు

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టెక్కలి నియోజకవర్గంలో ఐదో రోజైన బుధవారం 170 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఓటు వేశారు.

పాలిసెట్‌లో విద్యార్థుల ప్రతిభ


శ్రావణి


మనోజ్‌కుమార్


మధుశ్రీ

సారవకోట: పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. చోడసముద్రం గ్రామానికి చెందిన సూరపు శ్రావణి 813, బుడితికి చెందిన మాసవరపు మధుశ్రీ 1288, కురమన్నపేటకు చెందిన ఉర్జాన మనోజ్‌కుమార్ 1486 ర్యాంకులతో మెరిశారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు


టెక్కలి: ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నాయకుడు చంద్రబాబు ఇస్తున్న హామీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని టెక్కలి నీటిసంఘం మాజీ అధ్యక్షుడు సత్తారు వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్లుగా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు.

టెక్కలి పట్టణంలో ప్రచారం


టెక్కలిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

టెక్కలి: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరుతూ బుధవారం టెక్కలి పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రతీ కుటుంబానికి మంచి జరగాలంటే సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎస్.సాబతో, శివ పట్నాయక్, పింకి ప్రధానో ఉన్నారు.

జగన్‌కు మద్దతుగా ప్రజలంతా సిద్ధం


ఉర్జాం ప్రచారంలో ధర్మాన పద్మప్రియ

పోలాకి: మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నికోవడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. ఈదులవలస గ్రామంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఉర్జాంలో స్థానిక సర్పంచ్ కణితి సత్తిబాబు అధ్యక్షతన పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ భైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు ఉన్నారు.

100 మద్యం సీసాలు స్వాధీనం

పొందూరు: పొందూరు మండలంలో 50, కొత్తూరు మండలంలో 50 మద్యం సీసాలను పోసులు స్వాధీనం చేసుకున్నారు. పొందూరు మండలంలోని లైదాం సమీపంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ ఈ.రామకృష్ణ బుధవారం చేపట్టిన తనిఖీల్లో 50 అక్రమ మద్యం సీసాలను పట్టుకున్నారు.



గజపతిరాజులు తమ కుమార్తెకు ప్రేమగా ఇచ్చిన పసుపు-కుంకుమ కానుకే నాటి టికిలి.. నేటి టెక్కలి. రాజుల పాలన నుంచి నేటి రాజకీయ పాలన వరకు టెక్కలి ప్రస్థానం ఆసక్తిదాయకం. తన గర్భమంతా నీలి గ్రానైట్‌ను దాచుకున్న టెక్కలి ఇంకా ఎన్నో ప్రత్యేకతలకు నిలయం. అత్యంత ఎత్తైన ఎండల మల్లన్న శివలింగం, తేలినీలాపురంలో సైబీరియాపక్షుల విడిది కేంద్రం, నౌపడ ఉప్పు వంటివెన్నో ఇక్కడ ఉన్నాయి. వీటికి ఇప్పుడు మూలపేట పోర్టు తోడవుతోంది. రాజకీయంగా కూడా జిల్లాలోనే అత్యంత కీలక స్థానాల్లో ఒకటి.

టెక్కలి .. అవకాశాలు లెక్కకు మిక్కిలి

- పోర్టుతో మారిన ముఖచిత్రం
- 1952 నుంచి 2024 వరకు ఎన్నికల ప్రస్థానం

టెక్కలి:

రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూపుదిద్దుకుంటున్న మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుతో ఈ నియోజకవర్గ రూపు రేఖలు మారిపోయాయి. ఎన్నో దశాబ్దాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఒక వైపు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి పనులతో పాటు మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు మణిహారంగా మారింది.

నాటి టికిలి నేటి టెక్కలిగా నామకరణం

ఆంధ్రా, ఒడిశా సరిహద్దుగా సంస్కృతి సంప్రదాయాల మేళవింపు కలిగిన నియోజకవర్గ కేంద్రమైన టెక్కలిని ఒడిశాకు చెందిన గజపతిరాజులు పరిపాలించేవారు. ఆయన తన కుమార్తెకు పసుపు కుంకుమగా ఇచ్చిన నాటి టికిలిగా పిలిచేవారు. నేడు టెక్కలిగా మారింది. 1816 నుంచి 1832 వరకు ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడికి చెందిన గణపతి పద్మనాబ్‌దేవ్ పాలనలో ఉండేది. ఆయన కుమారులు గోవింద్‌నాథ్ దేవ్, కృష్ణచంద్రదేవ్‌తో పాటు వారసులు రాజా బృందావన్ హరిచందన్ జగద్దేవ్ పాలన కొనసాగించారు.

టెక్కలి ప్రత్యేకతలు

- ప్రపంచంలో ఎత్తైన శివలింగం


ప్రపంచంలోనే ఎత్తైన శివలింగం కలిగిన ఎండల మల్లికార్జున స్వామి ఆలయం టెక్కలి మండలం రావివలస గ్రామంలో ఉంది.

అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన నీలి గ్రానైట్



అంతర్జాతీయ స్థాయి గ్రానైట్ వ్యాపారంలో టెక్కలి నీలి గ్రానైట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. టెక్కలి పరిసర ప్రాంతాల్లోని గ్రానైట్ క్వారీల నుంచి ఏటా కోట్లాది రూపాయల విలువ కలిగిన నీలి గ్రానైట్ ప్రపంచ వ్యాప్తంగా రవాణా జరుగుతోంది.

సైబీరియా పక్షుల విడిది కేంద్రం తేలినీలాపురం

ఎంతో విశిష్టత కలిగిన పెలికాన్, పెయింటెడ్ స్టార్క్ పక్షి జాతికి చెందిన విదేశీ పక్షుల విడిది కేంద్రం టెక్కలి మండలం తేలినీలాపురంలో ఉంది.

5వ స్థానంలో నౌపడ ఉప్పు

ఉప్పు ఉత్పత్తిలో జాతీయ స్థాయిలో 5వ స్థానం సాధించుకున్న ఘనత నౌపడ ఉప్పు పరిశ్రమకే దక్కింది. సుమారు నాలుగు వేల ఎకరాల్లో ఉప్పు ఉత్పత్తిని చేసే ఈ పరిశ్రమ రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో ఉంది.

పోర్టుతో మారిన ముఖచిత్రం

టెక్కలి నియోజకవర్గంలో పోర్టు నిర్మాణం దశాబ్దాలుగా కలగా ఉండేది. ప్రతీ ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీలు పోర్టు హామీతో ఓట్లను దండుకున్నారు తప్పా నిర్మాణం కోసం ఆలోచన చేయలేదు. మొట్టమొదటి సారిగా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం తీరప్రాంతం మూలపేట వద్ద గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. సుమారు 4,361.91 కోట్ల రూపాయలతో పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

వైఎస్సార్‌సీపీ హయాంలో..

- రూ.4361.91 కోట్లతో శరవేగంగా మూలపేట పోర్టు నిర్మాణం
- రూ.6వేల కోట్లతో ప్రగతి పనులు
- రూ.1555.84 కోట్ల మేర సంక్షేమ పథకాలు
- రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు 7,93,73,341 రూపాయలను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది.

టెక్కలి నియోజకవర్గం చరిత్ర..

ఈ నియోజకవర్గం 1952 సంవత్సరంలో 61,196 మంది ఓటర్లతో ప్రారంభమై 2024 జనవరి నాటికి 2,34,337 మందికి చేరుకుంది. ఇక్కడ కళింగ, వెలమ, యాదవ, కాపు, రెడ్డి, వైశ్య, ఎస్సీ, ఎస్టీలతో పాటు మిగిలిన చేతివృత్తులకు చెందిన సామాజిక వర్గాలు ప్రధాన ఓటర్లగా ఉన్నారు. 1952 సంవత్సరంలో బ్రాహ్మణతర్లా నియోజకవర్గం పేరుతో ఆరంభమై, 1972 వరకు కొనసాగింది. అనంతరం టెక్కలి నియోజకవర్గంగా రూపుదిద్దుకుంది. ఈ టెక్కలి నియోజకవర్గంలో మొట్టమొదటిగా టెక్కలి, నందిగాం, పలాసలో సగభాగం, వజ్రపుకొత్తూరులో సగభాగం, సంతబొమ్మాళి మండలంలో ఏడు పంచాయతీలతో 2008 సంవత్సరం వరకు టెక్కలి నియోజకవర్గంగా కొనసాగింది. అనంతరం 2009 సంవత్సరంలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలంతో పాటు అదే మండలంలో ప్రత్యేకంగా ఉన్న హరిశ్చంద్రాపురాన్ని ఈ నియోజకవర్గంలో విలీనం చేశారు. 2009 సంవత్సరం నుంచి నాలుగు మండలాలతో టెక్కలి నియోజకవర్గంగా కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుతం నాలుగు మండలాల్లో 315 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బరిలో ఉన్నారు.

నియోజకవర్గంలో ఓటర్లు ఇలా..

మొత్తం ఓట్లు	పురుషులు	మహిళలు	ఇతరులు
2,36,327	1,17,816	1,18,502	09

ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో


మారుతీనగర్‌లో ఇంటింటికీ మేనిఫెస్టో పంపిణీ చేస్తున్న చీపురు కృష్ణ తదితరులు

నరసన్నపేట: పేద ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో మరోసారి ప్రజలు ఆదరించడం ఖాయమని శ్రీశైన సంఘ రాష్ట్ర నాయకులు చీపురు కృష్ణ అన్నారు. మేజరు పంచాయతీ నరసన్నపేటలోని మారుతీనగర్‌లో ఇంటింటా ప్రచారాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. నరసన్నపేటలో ధర్మాన కృష్ణదాస్ ఐదో సారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని అన్నారు. వార్డు సభ్యుడు ఆర్.శ్రీధర్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు రమణ సాహూ ఉన్నారు.

ఈవీఎంలపై మాజీ వలంటీర్ల అవగాహన


సత్యవరంలో ఈవీఎంతో ప్రచారం చేస్తున్న మాజీ వలంటీర్లు

నరసన్నపేట: నమూనా ఈవీఎంతో గ్రామాల్లో మాజీ వలంటీర్లు ప్రచారం చేస్తున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేడాడ తిలక్‌ను గెలిపించాలని కోరుతున్నారు. సత్యవరంలో వార్డు సభ్యులు ఇప్పిలి నీలం రాజు ఆధ్వర్యంలో మాజీ వలంటీర్లు బుధవారం ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఈవీఎంల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి ఒకటో నంబర్‌పైన, ఎంపీ అభ్యర్థికి రెండో నంబర్‌పైన ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని కోరారు.

వెలుగుల్లో గిరిశిఖర గ్రామం


విద్యుత్ కనెక్షన్లతో సవరబొంతు గూడ

- రూ. 10 లక్షలతో విద్యుత్ సదుపాయం
- ఆనందంలో సవరబొంతు గూడ గిరిజనులు

సారవకోట: చిన్నకిట్టాలపాడు పంచాయతీ సవరబొంతుగూడ గ్రామానికి 20 సంవత్సరాల క్రితం సీతంపేట, కొత్తూరు మండలాల నుంచి కొంతమంది గిరిజనులు వలస వచ్చి స్థిరపడ్డారు. పది కుటుంబాలకు చెందిన 46 మంది ఇక్కడకు వచ్చి సమీపంలో ఉండే కొండల్లో పోడు వ్యవసాయంగా చీపురు, వేరు పనస, పసుపు, కంద తదితర పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అప్పటి వరకు ఇక్కడకు ఏ ఒక్కరూ వెళ్లేందుకు అవకాశం లేని పరిస్థితి. చిమ్మచీకట్లో..భయం..భయంగా రాత్రిపూట గడిపేవారు. నూనె, కిరోసిన్ దీపాల వెలుగులో కాలాన్ని వెల్లదీసేవారు. అనంతరం సోలార్ దీపాలను సొంతంగా ఏర్పాటు చేసుకున్నారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వీరి సమస్య పరిష్కారమైంది. కొంత మంది వైఎస్సార్‌సీపీ నాయకులు గిరిశిఖర గ్రామ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యను నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆయన రూ. పది లక్షలతో సవరబొంతు గూడ గ్రామానికి విద్యుత్ సదుపాయం కల్పించారు. భూ ఉపరితలం నుంచి సుమారు రెండ కిలో మీటర్లు ఎత్తున ఉన్న ఆ గ్రామానికి ఏర్పాటు చేసిన విద్యుత్ సరఫరాను స్వయంగా కృష్ణదాస్ వెళ్లి ప్రారంభించారు. ప్రస్తుతం ఆ గిరిజన గ్రామంలో విద్యుత్ కాంతులు వెదజల్లుతున్నాయి. ఇంత వరకు తమ గ్రామానికి వచ్చిన నాయకుడే లేడని.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తమ గ్రామాన్ని కృష్ణదాస్ సందర్శించి విద్యుత్ సౌకర్యం కల్పించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నో ఏళ్లు ఎదురు చూశాం



విద్యుత్ కోసం ఈ గ్రామానికి వలస వచ్చినప్పటి నుంచి ఎదురు చూశాం. రాత్రి వేళ భయంతో ఉండేవాళ్లం. సమస్యను నరసన్నపేట ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకుల ద్వారా తీసుకెళ్లాం. ఆయన స్పందించి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు.

– సవర కుమార్, గిరిజనుడు, సవరబొంతు గూడ, సారవకోట మండలం

సంక్షేమ ప్రదాతకు పట్టం కట్టండి

- పేదలు కడుపుకొడుతున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి
- ఎన్నికల ప్రచారంలో ధర్మాన కృష్ణదాస్


జలుమూరు: సురవరంలో ప్రచారం చేస్తున్న కృష్ణదాస్

జలుమూరు: సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కడితే మరింత మంచి పాలన చూస్తామని నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. పేదల కడుపు కొడుతున్న చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. సురవరం, కొమనాపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పింఛన్ల ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారన్నారు. అయితే వారికి నేరుగా వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ అందనీయకుండా.. వారికి ఇబ్బందులకు గురిచేసేలా చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వారి ఉసు రు పోసుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణి, మండల అధ్యక్షులు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, మండల సలహాదారు పైడి విశలరావు, స్థానిక సర్పంచ్‌లు వాన రాజు, కనుసు సీతమ్మ, ధర్మాన జగన్, బగ్గు లక్ష్మణరావు, అంపోలు తిరుపతిరావు పాల్గొన్నారు.

చంద్రబాబే కారణం


నరసన్నపేట: మాట్లాడుతున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: అక్కచెల్లమ్మలను ఆదుకోవాలనే ఉద్దేశంతో నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఆసరా, చేయూత చివర విడత నిధులు కొంత మేరకు బ్యాంకు ఖాతాల్లో పడకుండా చంద్రబాబు అండ్ కో అడ్డుకుందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఐదో విడత కూడా ఆసరా, చేయూత నిధులు అక్కచెల్లమ్మల ఖాతాల్లో వేసేందుకు వీలుగా నిధులు కేటాయించి ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బటన్ నొక్కారని అయితే ఈ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాకుండా చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యా దు చేసి అడ్డుకున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గొట్టిపల్లి, రెడ్డికిపేట చెరువుల వద్ద ఉపాధి వేతనదారులతో బుధవారం మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతు రామారావు, సర్పంచ్‌లు అవ్వ రవీంద్ర, అశిరినాయుడు పాల్గొన్నారు.



జోరుగా దువ్వాడ ప్రచారం


టెక్కలి: లింగాలవలసలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటు వేయాలో వృద్ధురాలికి అవగాహన కల్పిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తన ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇందులో బుధవారం లింగాలవలస, పోలవరం, రాధావల్లభాపురం, పెద్దసాన, సీతాపురం, తిర్లంగి, పరశురాంపురం పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ పాలనలో టెక్కలి నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందన్నారు. సుమారు నాలుగు వేల కోట్లతో మూలపేట పోర్టు నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రతీ కుటుంబానికి మంచి చేసిన సీఎం జగన్‌కు మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి మద్దతు పలకాలని కోరారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, నాయకులు ఆర్.శ్రీరామ్మూర్తి, జి.కమలాకర్, బి.లోకనాథం, ఎ.శ్యామ్, ధవళ రమేష్, ధవళ కృష్ణ, డి.కూర్మారావు, బి.డిల్లేశ్వరరావు, బి.ధనుంజయ్, బి.చంద్రరావు, పి.చంటి, బి.తులసీరావు, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఏ విధంగా ఓటు వేయాలో ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో నాలుగో నంబర్, ఎంపీ అభ్యర్థుల జాబితాలో రెండో నంబర్‌లో గల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని దువ్వాడ కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి


కోటబొమ్మాళిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: ఐదేళ్లుగా మంచిచేసిన ప్రభుత్వానికి మద్దతుపలికి.. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లను ఓటువేసి గెలిపించాలని వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమ సుందరరాజు కోరారు. కోటబొమ్మాళిలోని ప్రకాష్ నగర్ కాలనీ, తాటిపర్తి, గోపాలపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌లు రెడ్డి లక్ష్మణ, కాల్ల సంజీవరావు, చింతాడ అనిరుద్రుడు, దాసరి మోహనరావు, దేవాది రాము, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


సంతబొమ్మాళి: వడ్డీవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంతబొమ్మాళి: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఉమ్మిలాడ, పాలతలగాం, వడ్డీవాడ, బోరుభద్ర, నౌపడ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేరగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, బి.లక్ష్మీకాంతం, బాడాన రాజకుమార్, బాడన గవరయ్య, గణేష్, నరేష్, అప్పలనాయుడు, కె. దామోదర్‌రావు ఉన్నారు.

దువ్వాడ, పేరాడను గెలిపించండి


నందిగాం: పెద్దినాయుడుపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. పెద్ద బాణాపురం పంచాయతీ పరిధి పెద్దినాయుడపేట, పాత్రునివలసలో పలువురు నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ప్రచారంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, కురమాన బాలకృష్ణారావు, పైల కరుణాకర్, పెయ్యిల కృష్ణారావు, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, కవిటి వీరన్న ఉన్నారు.

జోరుగా ప్రచారం


సారవకోట: మదనాపురంలో ప్రచారం చేస్తున్న శిష్టకరణ సంఘ నాయకులు

సారవకోట: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా శిష్టకరణం సంఘం నాయకులు సదాశివుని కృష్ణ, పోలుమహంతి ఉమామహేశ్వరరావు గ్రామాల్లో పర్యటించి.. నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. అలాగే పెద్దగుజ్జువాడ గ్రామంలో మాజీ సర్పంచ్ గొర్లె డిల్లీరావు పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన సిద్ధం స్టిక్కర్లు, కరపత్రాలు ఇంటింటికీ అందజేశారు.

క్లుప్తంగా

మజ్జిగ పంపిణీ



మజ్జిక పంపిణీ ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి తదితరులు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పలాస ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద బుధవారం మజ్జిక పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి ఆధ్యక్షతన ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిలు మజ్జికను ప్రయాణికులకు, పాదచారులకు అందించి ఉపశమనం కలిగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవికుమార్, సిబ్బంది బదకల తుంబేసు, డబ్బీరు సురేష్ కుమార్, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు సంక్షేమం



పార్టీలో చేరినవారిని ఆహ్వానిస్తున్న సాయిరాజ్

కవిటి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమం అందుతోందని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని బల్లిపుట్టుగలో సోంపేట మండలం బారువకు చెందిన 16 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో బుధవారం చేరారు. పార్టీలో చేరిన వారందరికీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో పిరియా విజయ విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు.

మళ్లీ సొంత గూటికి



పార్టీలో చేరినవారిని ఆహ్వానిస్తున్న సర్పంచ్ ఆనందరావు తదితరులు

కంచిలి: మండలంలోని గోకర్ణపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు రౌతు కృష్ణారావు ఇటీవల టీడీపీలో చేరారు. అయితే ఆయన బుధవారం తిరిగి వైఎస్సార్‌సీపీలోకి మరలా వచ్చారు. కృష్ణారావుతో పాటు మరో 10 కుటుంబాలు సైతం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి స్థానిక సర్పంచ్ యారడి ఆనందరావు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, వైస్ సర్పంచ్ కాళ్ల వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న పోలీసు సిబ్బంది

ఇచ్ఛాపురం రూరల్: తమ పోలీసుస్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేసిన వ్యక్తి మృతి చెందడంతో ఆమె పెద్దకర్మకు ఆర్థిక సాయం అందించి రూరల్ పోలీసులు పెద్ద మనస్సు చాటుకున్నారు. స్వీపర్‌గా పనిచేస్తున్న మహిళ పున్నమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఆమె పెద్దకర్మ సందర్భంగా రూరల్ ఎస్‌ఐ ఎన్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో రూ.16 వేలు నగదును మృతురాలు కుటుంబ సభ్యులకు హెచ్‌సీ భోజరాజు, సిబ్బంది బుధవారం అందజేశారు.

ప్రతి ఇంటికీ తాగునీరు



మహిళకు బిందె ఎత్తుతున్న ఎంపీటీసీ మంధాకిని

ఇచ్ఛాపురం రూరల్: ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే తమ లక్ష్యమని లొద్దపుట్టి-2 ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంధాకిని అన్నారు. మండలంలోని జగన్నాథపురం గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీరు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ఇచ్ఛాపురం రూరల్: ఈనెల 13వ తేదీన ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని రూరల్ ఎస్‌ఐ ఎన్.లక్ష్మణరావు కోరారు. మండలంలోని మత్స్యకార గ్రామాలు డొంకూరు, బూర్జపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సులు బుధవారం నిర్వహించారు. నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే పౌరులుగా తమకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో ఎటువంటి గొడవలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసు షేక్ మదర్బీ తదితరులు పాల్గొన్నారు.

చుట్టపక్కల జీడి తోటలు.. దానికి వారగా సముద్ర తీరం. పట్టణం నిండా పరిశ్రమలు. సరిహద్దులో ఒడిశా సంప్రదాయాల మేళవింపులు.. అన్నీ కలిసి పలాస. జీడితో ఇది జిల్లా జీవనాడిగా మారింది. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ రాకతో జిల్లాకు దిక్సూచిగా మారే అపూర్వ అవకాశం ఈ ప్రాంతానికి వచ్చింది. సంప్రదాయ కుటుంబ పాలన వద్దంటూ గత ఎన్నికల్లో నియోజకవర్గ ఓటర్లు సంచలన తీర్పునిచ్చి రాజకీయ చైతన్యాన్ని కూడా చాటారు.



పలాసలో నిర్మించిన కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రి

జిల్లా... జీవనాడి

నియోజకవర్గ పలాస ముఖచిత్రం

- పలాస జీడిపప్పుకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి
- నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం జగన్



కాశీబుగ్గ:

జీడిపప్పు అంటే ఠక్కున గుర్తుకువచ్చే ప్రాంతం పలాస. ఇక్కడ లభించే జీడిపప్పుకు ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి ఉంది. ఉద్దాన ప్రాంతంలో ఉన్న ఈ నియోజకవర్గం తొలుత పలాస, కాశీబుగ్గ పేరిట రెండు పంచాయతీలుగా ఉండేవి. తర్వాత ఇవే జంట పట్టణాలుగా రూపాంతరం చెందాయి. నగర పంచాయతీ స్థాయి నుంచి నియోజకవర్గ కేంద్రంగా మార్చిన ఘనత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుంది. ఆయన హయాంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. తర్వాత ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పలాస రూపురేఖలు సమూలంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఏకంగా రూ.రెండు వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పలాసను ప్రగతి పథంలో పరుగులు పెట్టించారు.

నియోజకవర్గ స్వరూపం

తూర్పు కనుమలలో ఎత్తయిన పర్వత శ్రేణి మహేంద్రగిరి పర్వతాలలో ప్రారంభమై ఇటు బంగాళాఖాతం సముద్రంతో పలాస నియోజకవర్గం ముడిపడి ఉంది. ఒడిశా రాష్ట్రంతో సరిహద్దును పంచుకుంది. గిరిజన ప్రాంతం, విశాలమైన జాతీయ రహదారులు, పొడవైన రైలుమార్గాలు ఈ ప్రాంతం సొంతం. పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలతో పాటు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీని కలిగి ఉంది. పచ్చని ఉద్యానవన పంటలతో కళకళలాడుతూ ఉంటుంది. వరి, పెసర, నువ్వులు, మినుములు, చెరకు వంటి పంటలతో పల్లపు ప్రాంతం, పసుపు, దుంపజాతులు, పత్తి పంట, ఇతర పోడు ఉత్పత్తులు పండే గిరిజన కొండ ప్రాంతాలు ఉన్నాయి. సుమారు నాలుగు వందలకు పైగా పరిశ్రమలతో పారిశ్రామికవాడ కలిగిన పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీ వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది.

రాజకీయ స్వరూపం

శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజనలో 2008లో పలాస నియోజకవర్గం ఏర్పడింది. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున డాక్టర్ సీదిరి అప్పలరాజు విజయం సాధించారు. మరోసారి వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో ఇలా..

- రూ.2వేల కోట్లతో ప్రగతి పనులు
- రూ.1500 కోట్లతో సంక్షేమ పథకాలు

ప్రత్యేకతలు..



జీడి ఉత్పత్తులకు గుర్తుగా పలాసలో నిర్మితమైన జీడిపిక్క బొమ్మ

- ✔ పలాస కేంద్రంగా 400కు పైగా జీడి పరిశ్రమలు ఉన్నాయి. రోజుకు 500 నుంచి 600 టన్నుల జీడిపిక్కల ప్రాసెసింగ్ జరుగుతుంటుంది. ప్రతిరోజూ రూ.5కోట్ల నుంచి రూ.6 కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రత్యక్షంగా 15వేల మంది, పరోక్షంగా 5 వేల మందికి ఉపాధి లభిస్తోంది.
- ✔ శివరాత్రి పర్వదినాన మహేంద్రగిరి కొండపై లక్షల మందితో యాత్ర జరుగుతుంది. మందస మండలం నుంచి నడక యాత్ర ప్రారంభమవుతుంది.
- ✔ పలాస పట్టణంలోఏటా జామి ఎల్లమ్మతల్లి యాత్ర జరుగుతుంది. ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల నుంచి లక్షలాది మంది జనం హాజరవుతారు.
- ✔ ఏటా మందస పట్టణంలో వాసుదేవ పెరుమాల్ ఆలయం వద్ద స్వామివారి వారోత్సవాలు నిర్వహిస్తారు.
- ✔ మందస మండలం రట్టి వల్లభనారాయణుడు మందిరం ఆధ్వర్యంలో వారం రోజులు పాటు సముద్రతీరంలో యాత్ర కొనసాగుతుంది.
- ✔ 11వ శతాబ్దంనాటి అతిపురాతన ఆలయం వజ్రపుకొత్తూరు మండలం బెండి గ్రామంలో ఉంది.
- ✔ అక్కుపల్లి గ్రామంలో శివసాగర్‌బీచ్‌కు రథసప్తమి నాడు లక్షలాది మంది సముద్ర స్నానానికి విచ్చేస్తారు.

వైఎస్సార్ కుటుంబం చల్లని దీవెనలు..



- ✔ పలాస నియోజకవర్గానికి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యేగా ఎన్నికై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్‌లో పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సీఎం చల్లని దీవెనలతో సుమారు రెండు వేలు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు.
- ✔ రూ.700 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ప్రారంభం.
- ✔ రూ.860 కోట్లతో ఆఫ్‌షోర్ ప్రాజెక్ట్ పునః నిర్మాణం పనులు ప్రారంభం.
- ✔ రూ.100.09 కోట్లతో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి అర్బన్ వాటర్ స్కీంతో ఇంటింటికి తాగునీరు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.
- ✔ రూ.85 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, డయాలసిస్ యూనిట్ ప్రారంభం.
- ✔ మంచినీళ్లపేటలో రూ.12.5 కోట్లతో జెట్టీ మంజూరు.
- ✔ 61 ఎకరాలతో పలాస-కాశీబుగ్గలో నూతన పారిశ్రామికవాడ ఏర్పాటు



పలాస నియోజకవర్గం

మొత్తం ఓట్లు : 2,19,348

పురుషులు : 1,07,278

మహిళలు : 1,12,049



వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ



ఎర్రగోవిందపుట్టుగలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

కవిటి: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. మండలంలోని పెద్దమెళియాపుట్టుగ, చిన్న ఎర్రగోవిందపుట్టుగ, పాడియాపుట్టుగ, కవిటి తొత్తిడిపుట్టుగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అర్హులైన ప్రతి కుటుంబానికి నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేశామని తెలియజేశారు. అనునిత్యం ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పి.లక్ష్మణరావు, పి.నీలాచలం, పి.శేఖర్, పి.జయరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి



సోంపేట: కర్తలిపాలేంలో మహిళలతో మాట్లాడుతున్న పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందజేసిన ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని పిరియా విజయ కోరారు. మండలంలోని కర్తలిపాలేం, పాలవలస, కొర్లాం గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, నిరంతరం పేదల ఆర్థిక ప్రగతికి కృషి చేశారన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే మరలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద, మాజీ ఎంపీపీలు మంగి గణపతి, మంగి ధనలక్ష్మి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పార్టీ నాయకులు తడక జోగారావు, రౌతు విశ్వనాథం, బతలక మోహనరావు, పొందూరు గున్నయ్య, మర్ల శంకరరావు, దుమ్ము ఢిల్లీరావు, పైడి పట్టాభి, టి.మోహన్, పాపారావు, కోట్నీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరినవారితో సీదిరి శ్రీదేవి

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ శర్వాన గీత ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో పలువురు చేరారు. 10వ వార్డుకు చెందిన తూముల సునీల్, తూముల సుధాకర్ కుటుంబంతో పాటు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో మంత్రి సీదిరి అప్పలరాజు విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోర చంద్రకళ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డి.భవానీ, నెయ్యిల కులం అధ్యక్షుడు నెయ్యిల భగీరధి, బూత్ కమిటీ అధ్యక్షుడు హనుమంతు కృష్ణారావు, చిత్త రెడ్డి, శ్రీనివాస్, హనుమంతు మంజులా, ఎం.లత తదితరులు పాల్గొన్నారు.

నాడు శిథిలం.. నేడు సుందరం

గతంలో ప్రభుత్వ పాఠశాల అంటే అందరికీ చిన్న చూపే. ప్రభుత్వ బడిలో సరైన సౌకర్యాలు, మంచి చదువు ఉండదని ప్రజలు అభిప్రాయపడేవారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి. పాఠశాలల్లో అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారు. ఇంగ్లిష్ మీడియం బోధనకు శ్రీకారం చుట్టి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. దీంతో కేవలం ఐదేళ్లలోనే కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి చూసి చిన్నారులు మురిసిపోతున్నారు.

– వజ్రపుకొత్తూరు రూరల్



అధునాతనంగా తీర్చిదిద్దిన నువ్వలరేవు ప్రాథమిక పాఠశాల



టైల్స్‌తో మెరుస్తున్న దోకులపాడు పాఠశాల వరండా



దోకులపాడు పాఠశాలలో అధునాతన మరుగుదొడ్లు



నువ్వలరేవు పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలు



బెండి పాఠశాలలో చిన్నారుల కోసం బెంచీలు



పరిశుభ్రంగా ఉన్న నగరంపల్లి జెడ్పీ హెచ్ స్కూల్ అవరణం

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలంలోని భైరిసారంగపురం పంచాయతీ, బాలిగాం పంచాయతీ, హరిపురం పంచాయతీ, మందస పట్టణంలో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మరోసారి యార్లగడ్డ వారికి ఓటమి ఖరారయ్యిందన్నారు. గత ఐదేళ్లుగా మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించనున్నారని పేర్కొన్నారు. అంతకుముందు ఆయనకు ఆయా పంచాయతీల్లో ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. తమకు అనునిత్యం అందుబాటులో ఉండి, తమ అభివృద్ధికి కృషి చేసిన అప్పలరాజునే గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు మాయ మాటలు నమ్మవద్దు

వజ్రపుకొత్తూరు: చంద్రబాబునాయుడి మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని మంత్రి సీదిరి అప్పలరాజు సూచించారు. మండలంలోని బెండి, సీతాపురం, పెద్దబొడ్డపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నియోజకవర్గ సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, తమ్మినాన ఢిల్లీరావు, ఉప్పాడ ఆనందరావులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీదిరి మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి అమలు చేయని హామీలతో మోసం చేసేందుకు వస్తున్నాడని మండిపడ్డాడు. కరోనా సమయంలో గౌతు కుటుంబ సభ్యులు ఒక్కరోజైనా ప్రజలకు సేవలందించారా అని ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండని శిరీషకు ఓట్లు అడిగే అర్హత లేదని మండిపడ్డారు. మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మదనగోపాల సాగరం డీ-టూరింగ్ పనులు చేపట్టి, ప్రతీ సెంటుకూ సాగునీరు అందించి రెండు పంటలు పండేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, బీసీ సెల్ కన్వీనర్ మరడ భాస్కరరావు, తమ్మినాన రామ్మూర్తి, దివ్వల పాపయ్య, యదళ్ల రాజారావు, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: మందస మండలం భైరిసారంగిపురం ప్రచారంలో మంత్రి సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: జానపద కళాకారుడు బాడ సూరన్నను సత్కరిస్తున్న మంత్రి సీదిరి



వజ్రపుకొత్తూరు: సీతాపురంలో ప్రచారం చేపడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



వజ్రపుకొత్తూరు: బెండిలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

విజయమే ధ్యేయంగా..!

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో విజయమే ధ్యేయంగా జోరుగా ఎన్నికల ప్రచారాలు సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మేలును తెలియజేస్తున్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి



కాశీబుగ్గ: మున్సిపాలిటీ 28వ వార్డులో ప్రచారం



ఇచ్ఛాపురం రూరల్: తులసిగాం పంచాయతీలో...



కంచిలి: బొగాబెణి గ్రామంలో...



సోంపేట: పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్